## స్వర్ణకిరీట అలంకారంలో శ్రీచెంగాళమ్మ



సూళ్లూరుపేట, జనవరి 1 ప్రభాతవార్త

నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని ఆదివారం శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి స్వర్ణాభరణ స్వర్ణకిరీట కవచ శోభితురాలై భక్తులకు దర్శనమిచ్చింది. వేకువజామున 4 గంటల నుంచి భక్తులకు అమ్మవారు దర్శనభాగ్యాన్ని కల్పించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపిపి అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. రంగవల్లులను తీర్చిదిద్దారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసులురెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## ఉప్పు వినాయకస్వామి

పుత్తూరురూరల్, జనవరి 1 ప్రభాతవార్త: పుత్తూరు మండల పరిధిలోని వేపగుంట కాలనీ సమీపంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఉప్పుతో వినాయకస్వామి తయారు చేశారు. ఈ వినాయకస్వామి పలువురిని ఆకర్షిస్తుంది. నూతన సంవత్సరం స్వాగతం పలుకుతూ ఈ వినాయకస్వామి ఏర్పాటు చేశారు.










వైకుంఠ ఏకాదశి సందర్భంగా కాంతులీనుతున్న తిరుమల ఆలయం, పుష్పాలంకరణలో ధ్వజస్తంభం, వైకుంఠద్వారం

# నూతన సంవత్సరం శ్రీవారి సేవలో ప్రముఖులు

**భారీ ఏర్పాట్లతో ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శన టోకెన్లు జారీ - కొండపై చక్కటి సౌకర్యాలతో భక్తుల పరవశం**









నూతన సంవత్సరం సందర్భంగా శ్రీవారి దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి:

సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయంలోని వైకుంఠద్వార దర్శనం కోసం సామాన్యభక్తులు బారులు తీరినా తిరుపతిలో ప్రశాంతంగా ఆదివారం ఉదయం నుంచి టోకెన్లు జారీ మొదలైంది. ఆఫ్‌లైన్‌లో టోకెన్లను సామాన్యభక్తులు అందుకునేలా టిటిడి అధికారులు సకల ఏర్పాట్లు చేశారు. మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో రోజుకు 50వేల టోకెన్లు లెక్కన పదిరోజులకు 5లక్షల టోకెన్లు జారీ మొదలుపెట్టారు. ఆదివారం సాయంత్రం వరకు 7వతేదీ వరకు వైకుంఠద్వార దర్శనం టోకెన్లు జారీచేశారు. నిరంతరాయంగా ఏరోజు టోకెన్లు ఆరోజు భక్తులు దర్శనం చేసుకునేందుకు వీలుగా ముందుగానే టోకెన్లు జారీ చేశారు. టోకెన్లు అందుకున్న భక్తులు ఆయారోజులకు ముందు కొండకు రావాలని ప్రచారం చేస్తున్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలతోబాటు తెలుగురాష్ట్రాలు నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. ముందూగానే రద్దీని ఊహించిన టిటిడి అధికారులు చక్కటా ఏర్పాట్లుచేయడంతో సామాన్యభక్తులు ప్రశాంతంగా టోకెన్లు అందుకున్నారు. ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఏరోజు టోకెన్లు అందుబాటులో ఉన్నాయి, ఎన్ని టోకెన్లు జారీ అయ్యాయి అనే పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు తెలిసేలా డిస్‌ప్లే చేయడంతో భక్తులు సాఫీగా టోకెన్లు పొందారు.

## నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

**- గొంతు కోసి వ్యక్తి దారుణ హత్య**



నాయుడుపేట, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సర సంబరాలలో విషాదం నెలకొంది. నాయుడుపేట ప్రాంతంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటిన వేళ ఈ సంఘటన అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. గొంతు కోసి, గుండెలో కత్తితో పొడిచి అత్యంత దారుణంగా హత్య చేయడం సంచలనంగా మారింది. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం మర్లపల్లికి చెందిన వెంకటేష్ (26) అనే యువకుడు మెకానిక్ షెడ్ నడుపుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతను నాయుడుపేట పట్టణంలోని పొగగొట్టం కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆదివారం చిన్నాపెద్దా అంతా నూతన సంవత్సర వేడుకల్లో నిమగ్నమై ఉండగా, వెంకటేష్ హత్యకు గురయ్యాడు. ఇతను రాత్రి సమయంలో పొగగొట్టం కాలనీ వద్ద ఉండగా, కొందరు అదే సమయంలో విద్యుద్దీపాలను ఆపేసి మరీ పథకం ప్రకారం హత్య చేసినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో అడ్డువచ్చిన వెంకటేష్ తమ్ముడిపై దాడి జరిగినట్లు తెలుస్తోంది. వెంకటేష్‌ను కత్తితో గొంతు కోసి, గుండెల్లో పొడిచి దారుణంగా హత్య చేయడం సంచలనంగా మారింది. ఇతని హత్యకు కారణం ఏమిటనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. నాయుడుపేట సీఐ ప్రభాకర్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంబరాన్నంటిన జల్లికట్టు సంబరాలు

**కొత్త శానంబట్లలో పోటెత్తిన జనసందోహం**

**పోట్లగిత్తలతో పోరాటం**



చంద్రగిరి, జనవరి 1 ప్రభాతవార్త:

కొత్త శానంబట్లలో ఆదివారం జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించారు. ఏడాదికి ఒకమారు ఏరువాక ముగిశాక పశువులకు పూజలు నిర్వహించి పండుగ జరుపుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. ఇందులో భాగంగా పాడిరైతులు తమ ఆవులు, ఎద్దులను ఉదయాన్నే శుద్ధి జలాలతో శుభ్రం చేశారు. కొమ్ములను నున్నగా అరగదీసి వాటికి రంగులద్దారు. చెక్కను అందంగా మలిచి కొమ్ములకు కట్టి పౌరుషంతో రంకెలేస్తున్న పశువులను జనంలోకి వదలిపెట్టారు. పశువుల కొమ్ములకు కట్టిన పట్టీని సొంతం చేసుకోవడాన్ని పౌరుషానికి ప్రతీకగా భావించే యువత పోటెత్తిన ఉత్సాహంతో ముందుకు దూకారు. ఈ క్రమంలో పట్టీని సొంతం చేసుకునే వారు కొందరైతే, ఆ ప్రయత్నంలో గాయాల పాలైన వారు మరి కొందరు జల్లికట్టు సంబరాలను ఆస్వాదించారు.

## ఇన్‌ఛార్జి కలెక్టర్‌ను కలిసిన జడ్పీ ఛైర్మన్



ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ ఛైర్మన్

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:

ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్ ఇన్‌చార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులను ఆయన ఛాంబర్‌లలో జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జడ్పీ వైస్ ఛైర్మన్లు భూమిరెడ్డి ధరంజయరెడ్డి, రమ్యలు, పలువురు జడ్పీటిసీలు, ఎంపిపిలు, జడ్పీ అధికారులు ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరుపేదల కళ్ళల్లో

# సంతోషం చూడటమే సిఎం లక్ష్యం

**నేటి నుండి రూ.2,750 పెన్షన్లు పంపిణీ - జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు**



చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:

నిరుపేదల కళ్ళల్లో సంతోషం చూడడమే లక్ష్యంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెరెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి పథకలు అమలు చేస్తున్నారని జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో ఆదివారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఈ నెల నుండి పెంచిన మొత్తం 2,750 రూపాయల పెన్షన్ పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ అవ్వా తాతలకు సిఎం ఇచ్చిన మాట ప్రకారం గతంలో పెన్షన్ అందిస్తున్న 2,500 రూపాయలతో పాటు ఈ నెల నుండి కొత్తగా మరో 250 రూపాయలు పెంచి 2,750 రూపాయలు ఇస్తున్నారన్నారు. అలాగే వచ్చే ఏడాది జనవరి నుండి పెన్షన్ 3 వేల రూపాయలకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే మహిళలకు డ్వాక్రా రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి ప్ర:భుత్వంలో దాదాపుగా 64 లక్షల పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వా తాతలకు ఇచ్చే పెన్షన్‌ను సిఎం ప్రతి ఏడాది పెంచుకొంటూ పోతున్నారన్నారు. విదేశీ వ్యవహారాల సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను సిఎం నిలబెట్టుకొని అవ్వా తాతల ముఖంలో చిరునవ్వు చూస్తున్నారన్నారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం 6 గంటలకల్లా ఇంటికి వెళ్ళి వాలంటీర్లు లబ్దిదారులకు ందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 1.50 కోట్ల కుటుంబాలు వుంటే 60 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం 65 లక్షల మేరకు పెన్షన్లు పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిఆర్ఓ రాజశేఖర్, డిఆర్‌డిఎ పిడి డిఎంకె తులసీ, జడ్పీ సిఇఓ

## మహారాష్ట్ర సిఎంకి ఘనస్వాగతం



రేణిగుంట, జనవరి 1 ప్రభాతవార్త:

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏకనాథ్ శాంబాజీ షిండేకు రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం రాత్రి ఘనస్వాగతం లభించింది. బొంబాయి నుండి ప్రత్యేక విమానంలో తిరుమల శ్రీవారి దర్శనార్థం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో ఎంపి సిఎం రమేష్, రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి, వాకాటి నారాయణరెడ్డి, తిరుపతి జిల్లా బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు బీడీ బాలాజీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డుమార్గంలో తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

# సంవత్సరాదికి కాణిపాకంలో పోటెత్తిన భక్తులు

**దర్శనానికి నాలుగైదు గంటలు**



కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త:

నూతన సంవత్సరాది సందర్భంగా విఘ్ననాయకుడైన గణనాధుని దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అశేష భక్తజనంతో ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయం పోటెత్తింది. నూతన సంవత్సరాది రోజున విఘ్ననాధుడైన గణనాధుని దర్శించుకుంటే సంవత్సరం అంతా శుభాలే జరుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీనితో స్వామివారి దర్శనార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీనితో కాణిపాకం ఆలయం, పరిసరాలన్ని భక్తజన సందోహంతో కిక్కిరిసింది. ఆదివారం వేకువజామున అర్చకస్వాములు స్వామివారి మూల విరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని చందనం, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించి ధూపదీపనైవేద్యాలను సమర్పించిన అనంతరం వేకువజామున 4 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తుల రద్దీతో పోటెత్తింది. కూలైన్లన్ని నిండిపోవడంతో 100 శీఘ్రదర్శనం, 150 రూపాయలు అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆధ వ్యర్యంలో ఉదయం నుండి రాత్రి వరకు నిత్యాన్నదాన భవన్‌లో ఉచితంగా అన్నప్రదాద వితరణ గావించారు.

# ఘనంగా నూతన ఏడాది వేడుకలు.. ఆలయాలు కిటకిట

కుప్పంరూరల్, జనవరి 1 ప్రభాతవార్త

ఆంగ్లనూతన సంవత్సరాది వేడుకలను కుప్పంలో ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురం శ్రీ వరదరాజస్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ ఆలయంను దర్శించుకున్నారు. కౌన్సిలర్ మణి అధ్వర్యంలో భక్తులకు వసతులు కల్పించారు. అలాగే స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయం సైతం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల తాకిడితో కన్పించింది. పట్టణంలోని ప్రజలేకాక గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం ఆలయంకు చేరుకుని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ కెఎ మంజునాథ్‌కుమార్, కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక పాతపేట 24వ వార్డు



పరిధిలో నూతన ఏడాది సందర్భంగా వార్డు కౌన్సిలర్ సయ్యద్ అలీ, స్థానిక నేతలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ఈకార్యక్రమాన్ని రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, నేతలు శ్రీనివాసులు,ఎ.ఎం.అలీ,అలీంబాషా,విష్ణు,కౌన్సిలర్‌ఎంఆర్‌సురేష్‌పాల్గొన్నారు

**శాంతిపురం :** మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నడింపల్లి శ్రీ వెంకటేశ్వరాలయం, రాళ్లబూదుగూరు, కనమలదొడ్డి వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. బెండనకుప్పం శ్రీ లక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

**రామకుప్పం :** మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఏడాది పాటు మంచి జరగాలని ప్రార్థించారు. మండలంలోని వివిధ ఆలయాల్లో భక్తులు కిటకిటలాడారు.

## అర్ధగిరిలో కిక్కిరిసిన భక్తుల రద్దీ

తవణంపల్లె, జనవరి 1 ప్రభాతవార్త:

నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి ఆలయం కిక్కిరిసింది. ప్రతి ఏటా నూతన సంవత్సరం జనవరి 1న అర్ధగిరి ఆలయ దర్శనార్థం భక్తులు పెద్దఎత్తున తరలి వస్తుంటారు. ఈమేరకు ఆదివారం స్వామివారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలిరావడంతో ఆలయం ఉదయం నుండి రాత్రి వరకు భక్తులతో కిటకిటలాడింది. ఈమేరకు ఆలయ ఛైర్మన్ పైమాఘం సురేంద్రరెడ్డి, ఈఓ సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చకులు వేకువజామున ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు అర్ధగిరి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాటుకు స్వస్తి పలికారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఛైర్మన్ సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, సిబ్బంది ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## కుప్పం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి

– మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్



కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బంది, అధికారులు, నేతలకు పంచారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ కుప్పం మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తూ వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రతివార్డు పరిధిలో సుమారు రెండు కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కమీషనర్ రవిరెడ్డి, కౌన్సిలర్లు ఎంఆర్ సురేష్, మోహన్‌రాం, వైకాపానేత సిపి మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

## తవణంపల్లెలో ఘనంగా సంవత్సరాది వేడుకలు

తవణంపల్లె, జనవరి 1 ప్రభాతవార్త:

ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలను ఆదివారం మండల ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12.30 గంటలకు పలు గ్రామాలలో యువకులు కేక్‌లు కట్‌చేసి బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇదిలా వుండగా నూతన సంవత్సరాది సందర్భంగా మండలంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ప్రతి గ్రామంలోనూ భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు చినా ్న పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటా మిఠాయిలు పంచుకున్నారు.

## ఉచిత అంబులెన్స్ సేవకు సహకారం

–రోగుల కోసం వీల్‌ఛైర్, వాకర్‌ల వితరణ

పలమనేరు,జనవరి 1,ప్రభాతవార్త:



పట్టణంలో ఉచిత అంబులెన్స్ సేవను గుర్తించి పలమనేరు ఆర్య వైశ్య సంఘం సభ్యులు ఆదివారం అంబులెన్స్‌లో రోగులను తరలించడం కోసం వీల్‌ఛైర్,వాకర్‌లను వితరణ చేశారు. పలమనేరు పట్టణం లో జిలానీ(జీలు) పేదలకోసం గత 4 సంవత్సరాలుగా ఉచిత అంబులెన్స్ సేవను అందిస్తున్నారు. గతంలో కరోనా సమయంలో సుమారు 100కుపైగా మృతులకు అంత్యక్రియలు నిర్వహించడం,ఇప్పటి వరకు వేల మంది రోగులకు ఉచిత అంబులెన్స్ అందించడం జరిగింది. ఈ సేవను గుర్తించి పలమనేరు ఆర్యవైశ్య సంఘం సభ్యులు జీలును సన్మానిస్తూ ఉచిత అంబులెన్స్‌లో రోగులను తరలించడం కోసం రూ.16వేలు విలువ చేసే వీల్‌ఛైర్,వాకర్‌లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సుధీర్,లక్ష్మీపతి,హరి,బ్యాంకు మేనేజర్ వేణుగోపాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మకొండ ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ భరత్



కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త

గుడుపల్లె మండలంలోని మల్లప్పకొండ ఆలయాన్ని ఆదివారం చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ దర్శి ంచుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నూతన ఏడాది అంతా కుప్పం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. అంతకుముందు అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో ఎమ్మెల్సీకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సలహాదారు ఆర్ . శ్రీనివాసులు, జడ్పీటిసి కృష్ణమూర్తి, సర్పంచ్ అమర్‌నాథ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన దేవాలయాలు

చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

నూతన ఆంగ్లసంవత్సర వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా దేవాలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం, స్థానిక మృత్యుంజయేశ్వరాలయం, చౌడేశ్వరీ, కమలాంజనేయస్వామి, తదితర ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మాటతప్పని వ్యక్తి సిఎం జగనన్న



మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి

కుప్పం, జనవరి 1 ప్రభాతవార్త

మాట తప్పని వ్యక్తి సిఎం జగనన్న అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ మునస్వామి పేర్కొన్నారు. ఆదివారం కుప్పం కొత్తపేటలో వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా పెంచిన పింఛను రూ 2750ల పింఛన్లతో పాటు వైకల్యం, డయాలసిస్ లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ సిఎం జగనన్న నవరత్నాలు పథకాలతో ప్రజల వెలుగుల్లో జీవితాలు నింపుతున్నారన్నారు. ప్రజలు వైకాపానుమరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వాలంటీర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## తెదేపా నేతల అధ్వర్యంలో రెండువేలమందికి అన్నదానం

కుప్పంరూరల్, జనవరి 1 ప్రభాతవార్త



కుప్పంలోని ఎన్టీఆర్ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఆదివారం సుమారు రెండువేల మందికి తెదేపా నేతలు అన్నదానం నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4గంటల దాకాఅన్నదానంచేశారు. కార్యక్రమాల్లోనేతలు డా॥ వెంకటేష్, బిఎంకెరవి చంద్ర, కౌన్సిలర్ సోమశేఖర్, పిఎస్ సతీష్‌కుమార్, తిరుమగళ్ తదితరులు పాల్గొన్నారు.

## యానాది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

రామకుప్పం, జనవరి 1 ప్రభాతవార్త



కుప్పం సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్ బాబు ఆదివారం మండలంలోని యానాది కాలనీలో ఉన్న అరవై నిరుపేద కుటుంబాలకు తనవంతు సాయంగా 150 దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలంలో గుడిసెల్లో ఉంటున్న యానాదులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమవంతు సాయం అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలో కొత్త సంవత్సరం సంబరాలు

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:



చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆదివారం కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఆమె ఛాంబర్‌లో మేయర్ అముదను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చిత్తూరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది మేయర్, కమిషనర్‌లను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర ఎపిఆర్‌టిసీ వైఎస్ ఛైర్మన్ విజయానందరెడ్డిలను కమిషనర్ కలిసి కత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మేయర్‌ను కలిసి పలువురు

చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త:



చిత్తూరు నగర మాజీ మేయర్ కఠారి హేమలతను ఆదివారం పలువురు కలిసి కొత్త సంవత్స శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా బలిజ సంఘ నాయకులు, ఆర్టీసి కార్మిక సంఘాల నాయకులు, చిత్తూరు నగరం, చిత్తూరు రూరల్, గుడిపాల, బంగారుపాళ్యం, యాదమరి మండలాలకు చెకందిన పలువురు దేశం నాయకులు, కార్యకర్తలు ఆమెను కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలసముద్రంలో కొత్త సంవత్సర సంబరాలు

పాలసముద్రం, జనవరి 1 ప్రభాతవార్త:



పాలసముద్రం మండలం కృష్ణాజిమ్మాపురం పంచాయతీ బలిజకండ్రిగ గ్రామంలో శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు భారీ ఎత్తున కొత్త సంవత్సర సంబరాలు నిర్వహించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుప్రసాద్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురుప్రసాద్ అండగా నిలిచి పలు సమస్యలను పరిష్కరిస్తున్నారని సర్పంచ్ భానుప్రియ తంగరాజు పేర్కొన్నారు.

# మండలంలో నూతనంగా 307 పెన్షన్లు మంజూరు :ఎంపిడిఓ



పెద్దపంజాణి జనవరి 1 ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం నూతనంగా పెద్దపంజాణి మండలానికి వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా 307 నూతన పెన్షన్లు మంజూరు చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 25పంచాయతీలకు 7903 పెన్షన్లు పంపిణీ చేశారని, నూతనంగా మరో 307 పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు మెత్తం 8210 పెన్షన్లు అబ్దిదారులకు చేరనున్నట్లు ఆయన తెలిపారు. కాగా నేడు పలమనేరుఎమ్మెల్యే డాక్టర్ నల్లప్పగారి వెంకటేగౌడ ఆధ్వర్యంలో నూతనపెన్షన్‌లు లబ్దిదారులకు మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు నూతన పెన్షన్‌లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో పూజలు

వెంకటగిరి, జనవరి 1, ప్రభాతవార్త:



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. హరిహర క్షేత్రంలో వెలసిన వెంకటేశ్వరస్వామి కాత్యాయని సమేత కైలాస ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పోలేరమ్మ, సాయిబాబా ఆలయాల్లో కూడాభక్తులుపూజలునిర్వహించారు. నూతనసంవత్సరంపురస్కరించుకునిఆలయాలనువిద్యుద్ధీపాలు, పూలతో అలంకరించారు. ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిపారు.

## కామిరెడ్డి ఇంట నూతన సంవత్సర వేడుకలు


పెళ్లకూరు, జనవరి 1 ప్రభాతవార్త



నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్వగృహమైన చిల్లకూరులో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెళ్లకూరు ఎంపిపి పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పిటిసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, ఎంపిటిసి కన్నలి కుమారస్వామి తదితరులు డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచులు పగడాల హరిబాబురెడ్డి, పెళ్లూరు షర్మిల, నాయకులు మట్టిపాటి చెంగయ్య, మురళీ, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు

నాయుడుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త



2023 నూతన సంవత్సర వేడుకలను నాయుడుపేట ప్రాంతంలో ప్రజలు ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తమకు ఇష్టమైన నేతలను కలిసి గజపూలమాలలు, బొకేలు, స్వీట్లు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్యకు ఆయన చిత్రపటాన్ని కౌన్సిలర్ దారా రవి, సహకార సంగం మాజీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, వైస్ ఛైర్మన్ వెంకటకృష్ణారెడ్డి తదితరులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీమంత్రి డాక్టర్ పరసారత్నం, ఛైర్‌పర్సన్ కటకం దీపిక, ఎంపిపి ధనలక్ష్మి, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా రమణారెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ తదితర నాయకులను ప్రజలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యేని కలిసిన వైసీపీ నాయకులు


ఓజిలి, జనవరి 1 ప్రభాతవార్త



సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్యను ఓజిలి మండల వైసీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేని వారంతా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో వైసీపీ నాయకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్, బట్టా పృధ్వీకృష్ణ యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్, పంజా ప్రతాప్, పండ్లూరు వేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కిలివేటి సంజీవయ్యే ఎమ్మెల్యేగా గెలవాలని వారంతా ఆకాంక్షించారు.

## డీఎస్పీకి ఘన సన్మానం

ఓజిలి, జనవరి 1 ప్రభాతవార్త



నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డిని ఓజిలి మండల వైసీపీ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. డీఎస్పీని కలిసిన వారిలో వైసీపీ నాయకులు ముమ్మడి సుబ్బారావు యాదవ్, పృధ్వీకృష్ణ యాదవ్, పంజా ప్రతాప్, పండ్లూరు వేణు తదితరులు ఉన్నారు. డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

# పేటలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు ...

నాయుడుపేట రూరల్ జనవరి 1 ప్రభాతవార్త :

నాయుడుపేట మండలంలోని పలుగ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా యువత అర్ధరాత్రి తరువాత కేరింతలు కొడుతూ ఉత్సాహంగా తిరుగుతూ కేక్‌కట్‌చేసి ఒకరినొకరు పలకరించుకొంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు సూళ్ళూరుపేట నియోజకవర్గం



తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యంకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు తెదేపా నాయకులు నెలవల సుబ్రమణ్యంకు శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. నెలవలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వేమసాని శ్రీనివాసులు నాయుడు, రవినాయుడు, నాగయ్య, పంచాయి తీరాజ్ డిఈ రమణయ్య, విశాంత ఎంఈఓ శ్రీనివాసులు, రవి, జకరయ్య,బందిలి ఉదయ్‌కుమార్,తదితరులు ఉన్నారు.

## దొరవారిసత్రంలో నూతన సంవత్సర వేడుకలు

దొరవారిసత్రం, జనవరి 1 ప్రభాతవార్త

దొరవారిసత్రం మండల పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్దా యువత అధికంగా గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలను శనివారం అర్ధరాత్రి దాటాక టపాసులు పేల్చి కేకులుకట్‌చేసినిర్వహించారు. అలాగేఒకరికొకరుచరవాణి ద్వారా న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఘనంగానూతన సంవత్సరానికి స్వాగతంపలికారు. ఈక్రమంలోనేఎంపిడిఓశింగయ్య,ఎస్ఐ జె.తిరుమల రావు, తహశీల్దార్ గోపిరెడ్డిలకు ఆయా శాఖల సిబ్బంది శాలువాలు కప్పి సత్కరించడంతో పాటు కేకులు కట్ చేశారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలసిన ఉద్యోగులు

ఓజిలి, జనవరి 1 ప్రభాతవార్త



సూళ్లూరుపేట ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ కిరణ్‌కుమార్‌ను ఓజిలి మండల తహశీల్దార్ డి.లాజరస్ ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీఓను కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేశారు. తహశీల్దార్ వెంట విఆర్‌ఓలు లక్ష్మయ్య, కస్తూరయ్య, నాగరాజు, శ్రీనివాసులు, దిలీప్‌కుమార్, మస్తాన్, విఆర్‌ఓలు, సిబ్బంది ఉన్నారు. అనంతరం వీరు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా



సూళ్లూరుపేట, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో అభివృద్దే లక్ష్యంగా పెట్టుకొని పనిచేసానని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆదివారం సూళ్లూరుపేటలోని తన కార్యాలయంలో ఆయన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. ఆపిల్‌తో ప్రత్యేకంగా తయారు చేసిన గజమాల వేసి అభిమానులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు పెద్దఎత్తున

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



– గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ దొంతు శారద

**వెంకటగిరి, జనవరి 1, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ దొంతు శారద తెలిపారు. నూతనంగా పెంచిన రూ. 2750 పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట తప్పని, మడిమ తిప్పని నాయకుడని తెలిపారు. పాదయాత్రలో చెప్పిన విధంగా ఆయన పెన్షన్లను పెంచినట్లు తెలిపారు. పేదలకు పెంచిన పెన్షన్లు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి విరివిగా అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు.

## పెంచిన పెన్షన్లు నూతన సంవత్సర కానుక



– వైసీపీ కన్వీనర్ ఢిల్లీ బాబు

వెంకటగిరి, జనవరి 1, ప్రభాతవార్త:

పెంచిన పెన్షన్లు నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు కానుక లాంటిదని వైసీపీ పట్టణ కన్వీనర్, కౌన్సిలర్ అయిన గుమ్మళ్లపు ఢిల్లీ బాబు తెలిపారు. వెంకటగిరిలోని 21వ వార్డులో ఆయన పెంచిన పెన్షన్లను పంపిణీ చేశారు. రూ. 2750 పెన్షన్‌ను సీఎం జగన్మోహన్‌రెడ్డి పెంచి పేదలకు మేలు చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా పెన్షన్లను ఉదయం ఐదు గంటలకే వలంటీర్లు తలుపు తట్టి ఇంటికి తీసుకెళ్లి ఇస్తారని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం పేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంల్లో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



***వెంకటగిరి, జనవరి 1, ప్రభాతవార్త:*** వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పూజలు నిర్వహించారు. ఆలయం మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పి.విశ్వనాథం, నాయకులు మంకు ఆనంద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరాదికి తడ ఆలయాలు కిటకిట

తడ, జనవరి 1 ప్రభాతవార్త

ఆదివారం కలిసి రావడంతో 2023 నూతన సంవత్సరంలో తడ మండలంలోని పలు ఆలయాలు భక్తుల సందడిని సంతరించుకున్నాయి. స్థానిక బోడిలింగాలపాడు వద్ద ఉన్న ఆలయాల సముదాయాలలో తెల్లవారుజాము నుంచే భక్తులు కిటకిటలాడారు. ఇక్కడి భువనేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాలతో పాటు సాయిబాబా మందిరం, చల్లాతమ్మ గుడిలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలలో పాలుపంచుకున్నారు. బోడిలింగాలపాడు, అనపగుంట మధ్యన ఉన్న చల్లాతమ్మ ఆలయంలో క్యూలైన్లు మధ్యాహ్నానికి పైగా కనిపించాయి. ఇక్కడ మూల విగ్రహంతో పాటు ఉత్సవ విగ్రహాన్ని కూడా భక్తులు కొలిచారు. సాయంత్రం ఆలయం చుట్టూ ప్రదక్షణ చేశారు. మధ్యాహ్నం పెద్దసంఖ్యలో అన్నదానం ఏర్పాటు చేశారు. తడకండ్రిగ గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమాలు జరిగాయి. సాయిబాబా ఆలయంలోనూ మహిళా భక్తులు నూతన సంవత్సరం సందర్భంగా ఎక్కువ మంది పాల్గొని విశేష పూజల్లో పాల్గొన్నారు. అండగుండల సాయిబాబా మందిరంలో, వాటంబేడు కాశీవిశ్వేశ్వరాలయం, మాంబట్టు శివాలయంలలో నూతన సంవత్సరం తొలిరోజున భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వచ్చిన స్థానికులు, మండల ప్రజలే కాకుండా వివిధ కంపెనీలలో పనిచేసే కార్మికులు కూడా ఒకరికొకరు 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పలువురు మండల నాయకులు సూళ్లూరుపేటకు వెళ్లి తమ తమ పార్టీ ముఖ్య నాయకులకు శుభాకాంక్షలు చెప్పి వచ్చారు.



తడ : 1 : తడకండ్రిగ సాయిబాబా ఆలయంలో భక్తుల సందడి

# ఘనంగా పవిత్రరెడ్డి జన్మదిన వేడుకలు



**రేణిగుంట, జనవరి 1 ప్రభాతవార్త:**
రేణిగుంట మండల వైకాపా ఇన్‌చార్జి బియ్యపు శ్రీ పవిత్రరెడ్డి జన్మదిన వేడుకలు రేణిగుంట మండలం, పట్టణాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. రేణిగుంట వైకాపా కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలను వైకాపా మండల పట్టణ నేతలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వైకాపా నేతలు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రేణిగుంట సర్పంచ్ నాగేషం కుమారుడు ప్రభు పాంచాలి నగర్ యూత్‌తో కలసి మెమెంటోను బహుకరించారు. పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ పట్టణంలోని అన్ని చర్చిల్లో ఆమె పేర పాస్టర్లతో ప్రార్థనలు చేయించారు. తూకివాకం ఎంపీటీసీ ఆనందరావు గంగుంట యూత్ ద్వారా 26 కేజీల కేక్‌ను పవిత్రరెడ్డితో కట్ చేయించి అందరికి పంచారు. మండల మైనారిటీ నేతలు అబ్దుల్ ఖాదిర్, షబ్బీర్ అహ్మద్, సుభాన్‌రాజా, అమానుల్లా, ఇరానీ ఖాదర్, అలీ తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీ సంధ్యారాణి, వైకాపా సీనియర్ నేత తూకివాకం మాజీ ఎంపీటీసీ నాగ సుబ్రహ్మణ్యంరెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, రామ్మోహన్‌స్వామి, రమేష్ రాయల్, గురవరాజుపల్లి, వైకాపా నేతలు రహీం, రహమతుల్లా, గాజుల మండ్యం సర్పంచ్ గంగారి రమేష్, తూకివాకం సర్పంచ్ మునిశేఖ ర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, పంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**తొట్టంబేడు, జనవరి 1 ప్రభాతవార్త**
తొట్టంబేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తొట్టంబేడు, కెవిబిపురం మరియు బిఎన్‌కండ్రిగ మండలాల్లోని నాలుగు అంగన్‌వాడీ కార్యకర్తలు, 3 మినీ అంగన్‌వాడీ కార్యర్తలు మరియు 20అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు ఈనెల 7వతేదీ సాయంత్రం 5గంటల లోపు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ ఫర్జానా తెలిపారు. అర్హత ఉన్న అభ్యర్థులు తొట్టంబేడు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్ మరియు మినీ అంగన్‌వాడీ వర్కర్, హెల్పర్ పోస్టులకు పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఎస్సీ, ఎస్టీ కేటగిరి అభ్యర్థులకు అనుమతి ఉందని 8వతరగతి కంటే తక్కువకాకుండా తక్కువ అర్హతతో ఏడాది పాటు ఒప్పందంపై పాస్, ప్రతి సంవత్సరం పునరుద్దరించబడుతుందన్నారు. అభ్యర్థులు 01.01.2022 నాటికి 21-35సంవత్సరాలు తక్కువ ఉండరాదని తెలిపారు. మెయిన్ అంగన్‌వాడీ వర్కర్లు కెవిబిపురం మండలంలోని కెవిబిపురం డివిజన్‌లో అజూరుపాళెం(ఒసి), తొట్టంబేడు మండలంలోని విరూపాక్షపురం(బిసి-డి జనరల్), శివనాథపురం (బిసి-బి), పెద్దకన్నలి(ఒసి), మినీ అంగన్‌వాడీ వర్కర్లు పోస్టులకు బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని కాటూరు వైసి కాలనీ(ఎస్‌టి), నీర్పాకోటవైసి(ఎస్‌టి), తొట్టంబేడు మండలంలోని విరూపాక్షపురం వైసి కాలనీ(ఎస్‌టి), అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని బుచ్చినాయుడు కండ్రిగ(ఒసి), ఆదిరెడ్డికండ్రిగ(ఒసి), కాటూరు(వి) (ఒసి ఇడబ్ల్యుఎస్), నీర్పాకోట వైసి(ఎస్‌టి), తొట్టంబేడు మండలంలోని పెద్దసింగమాల(జనరల్ ఎస్‌సి), రౌతుసూరమాల(బిసి-డి), సి.కొత్తకండ్రిగ(బిసి-డి), కొణత నేరి(బిసి-డి), కొణతనేరి(ఒసి), చిలకావారికండ్రిగ(బిసి-ఎ), గుండేలిగుంట(బిసి-ఎ), కాసరం(వి)(బిసి-బి), కొమ్మనగుంట(ఒసి-ఈడబ్ల్యుఎస్), కెవిబిపురం మండలంలోని అంజూరుపాళెం(బిసి-డి), మోరీస్‌కండ్రిగ(బిసి-ఎ), కొత్తూరు(ఎస్‌టి), వగత్తూరు(ఎస్‌టి), పెరిందేశం(బిసి-డి), ఆదరం(వి) (ఒసి), రాయపేడు(ఒసి), ఆరణి(హరిజనవాడ)(ఎస్‌సి) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు తొట్టంబేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## పలు ఆలయాల్లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

**పుత్తూరురూరల్, జనవరి 1 ప్రభాతవార్త:**
పుత్తూరు పట్టణం మండల పరిధిలోని ఆలయాలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు చేశారు. పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయం, శ్రీ సదాశివేశ్వర స్వామి, ఓం శక్తి ఆంజనేయస్వామి, ద్రౌపదీదేవి రైల్వే కోటర్స్ ఆవరణలో ఉన్న శ్రీ నాగాలమ్మ దేవాలయం, అయ్యప్పస్వామి, గీతామందిరం, బజారు వీధి, జెండామాను వీధి, కాపు వీధుల్లోని శ్రీ వినాయకస్వామి ఆలయాలు, శ్రీ కావమ్మ మారయ్య, శ్రీ రామలింగేశ్వరస్వామి, ఎగువ కనకంపాళెం శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో, అలాగే మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలు ఎక్కువ జామున నాలుగు గంటల నుంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. ఉదయం 4 గంటల నుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ ద్రౌపదీదేవి ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహిస్తున్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం బ్రహ్మంగారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేస్తున్నారు. రేపు ఉదయం ఈ వైకుంఠ ద్వార దర్శనం ద్వారా భక్తులకు రసంభాగ్యాన్నికల్పించనున్నారు. భక్తులతోఆలయాలుకిటకిటలాడింది. అనంతరంతీర్థప్రసాదాలు అందించారు.

## డయల్ యువర్ కమిషనర్, స్పందన

**కమిషనర్ అనుపమ అంజలి**
**తిరుపతి కార్పొరేషన్ , జనవరి 1,ప్రభాతవార్త**
తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం 2వ తేది ఉదయం 10 నుండి 11 వరకు డయల్‌యువర్ కమిషనర్ కార్యక్రమం, 11 నుండి 12 గంటల వరకు నేరుగా అర్జీలు, పిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. 0877-2227208 నంబర్‌కి కాల్ చేసి తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చు అని నేరుగా వచ్చి అర్జీలు, ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు.

## అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 1 ప్రభాతవార్త**
మండలంలోని అక్కుర్తి గ్రామంలో వెలసి ఉన్న అభయాంజనేయస్వామి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మ ప్రచారపరిషత్ ప్రచాకర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి దేవస్థానం ధర్మకర్తల మండలి జూలుగంటి సత్యనారాయణ కుటుంబసభ్యులు మరియు గ్రామ్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయంలో వెలసిన స్వామివారికి ప్రత్యేకపూజలు అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించి విశేషాలంకరణ చేపట్టారు. అనంతరం 11గోవులకు గోపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి తిరుచానూరు పద్మావతి అమ్మవారి లక్షబిల్వార్చన, కుంకుమార్చన, తిరుమల కంకణాలు హరిద్వార్ నుంచి తెప్పించిన రుద్రాక్షలను భక్తులకు అందించారు. కార్యక్రమాల్లో గరికపాటిరమేష్‌బాబుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 1 ప్రభాతవార్త**
శ్రీకాళహస్తి మండలం పంగూరు వద్ద ఆదివారం వేకువ జామున జరిగిన రోడ్డుప్రమాదంలో మహారాష్ట్ర లాతూరుకు చెందిన యువకుడ మృతి చెందినట్లు ఏర్పేడు పోలీసులు తెలిపారు. వారు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. లాతూరుకు చెందిన ఆరుగురు స్నేహితులు తిరుమలేశుని దర్శనానికి బయలు దేరారు. పంగూరు వద్దకు వాహనం రాగా కుక్క అడ్డం రాగా అదుపుతప్పిన వాహనం చెట్టును ఢీకొని పొలాల్లోకి దూకింది. ఈ ప్రమాదంలో ఉత్తం శేషారావు(31) అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన వారిలో సురాజ్‌బాలాసాహెబ్, విశాల, అక్షయ్, అవినాష్,లు గాయపడి తిరుపతి రుయాకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందంజ

**.తొట్టంబేడు, జనవరి 1 ప్రభాతవార్త**
ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో యుటిఎఫ్ ముందంజలో ఎన్నడూ ముందుంటుందని తొట్టంబేడు ఎంఈవో సిహెచ్‌ఎం భారతీ అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ,జివో పుస్తకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలోయుటిఎఫ్ ఎన్నడూ ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో తిరుపతి యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కెఎస్‌బి.సూర్యప్రకాష్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ ఎ.మార్టిన్, జిల్లా సాంకేతిక విభాగం కన్వీనర్ ఓ.విజయకుమార్, మండల సీనియర్ కామ్రేడ్ చలపతి, మండల సీనియర్ కార్యదర్శి దినమణి, గౌరవాధ్యక్షులు సుబ్రమణ్యం, సహాధ్యక్షులు మణిమేలు, కోశాధికారి కారని డిల్లీబాబు, మండల మహిళా కార్యదర్శి పి.హేమలత, మండల కార్యదర్శి ఆర్.తిరుపాలయ్య, శ్రీనివాసరావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి హేమాంబరధరరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించండి

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తరించండి**



**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త**
వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు సామాజికసేవా కార్యక్రమాల్లో భాగస్వాములై విద్యాభివృద్ధికి చేయూతనందించాలని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆంగ్లసంవత్సరాది సందర్భంగా ఎంఎల్ఏను పలువురు నాయకులు ఆయన్ను పార్టీ కార్యాలయంలో దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. ఎంఎల్ఏ కుమార్తె బియ్యపుపవిత్రారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వైకాపా నాయకుల సారథ్యంలో ఆమెకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఆమెకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువలతో ముంచెత్తారు. నియోజకవర్గంలోని వైకాపా శ్రేణులు భారీ ఎత్తున కదలి వచ్చారు. కార్యక్రమంలో నరసింహారాజుతో పాటు సాయిలత మెడికల్స్ నిర్వాహకులు డి.మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా వైకాపా నాయకులు సుబ్రమణ్యం(బుజ్జిమేస్త్రీ), మధురెడ్డిల సారథ్యంలో ఎంఎల్ఏకు అభినందనలు తెలిపడంతో పాటు విద్యార్థులకు అందించేందుకు నోటుపుస్తకాలను వితరణగా అందించారు. కాగా తొట్టంబేడు మండల వైకాపా అధ్యక్షుడు ఉన్నంవాసుదేవనాయుడు, ఎంపిపి నిర్మలమ్మ, మండల యువత నాయకుడు పుట్టామహేష్‌రెడ్డిల సారథ్యంలో ఎంఎల్ఏకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా పలువురు నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు అందరు ఎంఎల్ఏను కలిశారు.

***మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగస్వాములు కండి:***
ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలు పుతూరాబోవు మహాశివరాత్రి గతం కన్నా భిన్నంగా నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. కాగ ఈఏడాది గిరి ప్రదిక్షణకు లక్షలాది మంది తరలి రావాలని పిలుపు నిచ్చారు

## కొత్త సంవత్సరాదిలో కానుకగా రూ.2,750 పింఛన్ పంపిణీ

**పుత్తూరురూరల్, జనవరి 1 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి మాట ఇచ్చాడం టే చేస్తాడంతే. రాష్ట్ర ప్రజల కోసం ఇచ్చిన హామీలో కొత్త సంవత్సరం నుంచి రూ. 2500 ఇస్తున్న పింఛన్ నేటి నుంచి రూ.2,750లకు పెంచ డం సంతోషకరమని నేసనూరు సర్పంచ్‌లు తెలిపారు. పుత్తూ రు మండలంలోని గొల్లపల్లి, టీఆర్ కండ్రిగ, సదాశివ ఎస్టీ కాలనీ, తడుకు, నేసనూరు, రామసముద్రం, కేబీఆర్ పురం, సిరుగురాజుపాళెం, వేపగుంట గ్రామాల్లో పెంచిన పింఛన్ సొమ్మును వృద్ధులు, వితంతవులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మెంబరు రామ్‌బత్తయ్య, సర్పంచ్‌లు విరిత, గోవిందస్వామిరెడ్డి, కుమార్, మురళి, నాయకులు దేవేంద్రరెడ్డి, అన్నా లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థానమ్మ వారి సంక్రాంతి మహోత్సవాలు

**పోస్టర్లు ఆవిష్కరించిన ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**
**చంద్రగిరి, జనవరి 1 ప్రభాతవార్త:**
చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి సంక్రాంతి మహోత్సవాలు ఈ నెల 14 నుండి 18 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. తుమ్మలగుంటలోని తన నివాసంలో ఆదివారం చెవిరెడ్డి అమ్మవారి సంక్రాంతి మహోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. చంద్రగిరి ప్రజలు అత్యంత వేడుకగా జరుపుకునే కొండచుట్టు ఉత్సవం ఈ నెల 17న పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించబడుతుందన్నారు. ఈ ఉత్సవాలలో నిర్వహించే (రాత్రి వేళ) అమ్మవారి వాహన సేవలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, వైసిపి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండలి సభ్యుడు మల్లికార్జున్, నాయకులు కుప్పరెడ్డి భాస్కర్ రెడ్డి, చేగు గోవర్ధన్ గుప్తా, ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి, పంచాయతీ ఈఓ మహేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తారకరామానగర్‌లో రేషన్ పంపిణీ, పెద్ద ఎత్తున అన్నదానం



**రేణిగుంట, జనవరి 1 ప్రభాతవార్త:**
రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారకరామానగర్‌లో వైకాపా మండల ఇన్‌చార్జి శ్రీ పవిత్రరెడ్డి జన్మదిన వేడుకలు తారకరామానగర్ వైకాపా ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్‌ఆర్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పెద్ద కేక్‌ను పవిత్ర చేతుల మీదుగా కట్‌చేయించి అందరికి పంచారు. సుమారు 200 మందికి బియ్యం, నూనె, కందిపప్పు, కూరగాయలు పంపిణీ చేశారు. అనంతరం దాదాపు 2000 మందికి అన్నదానం పవిత్రరెడ్డి చేతుల మీదుగా వడ్డించారు. మన్యం శ్రీనివాసులురెడ్డి పవిత్రరెడ్డికి శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు శోభ, విజయలక్ష్మి, తాసిన, తాహిదా, సావిత్రి, రమేష్, మహేష్, రాజేష్, హరి, కాలేశా, రెహనా, బాజీ, వెంకటయ్య, శ్రావణ్, కన్నయ్య, జిలాని, ఇంతియాజ్, కృష్ణమూర్తి, శీను, రవీంద్ర, సుధారాణి, తులసి, లతా తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం

**- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.**
**- ఆలయ ధర్మకర్త డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, జనవరి 1 ప్రభాతవార్త :**
వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సోమవారం రేణిగుంట సమీపంలోని వికృతమాల గ్రామంలో వేలసిన శ్రీసంతాన సంపద వేంకటేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యం కొరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆలయ ధర్మకర్త డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆలయం పరిసరా ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించిన్నట్లు ఆయన తెలిపారు. తొలి ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం ఆరు గంటల నుంచి భక్తులు దైవదర్శనం



చేసుకోవచ్చని తెలిపారు. అలాగే మంగళవారం ద్వాదశి సందర్భంగా రాత్రి 8 గంటల వరకు స్వామివారిని దర్శించుకుకోవాలని ఆయన తెలియాజేశారు. ఈ ఆలయంలో స్వామి వారిని దర్శించి కోరుకున్న కోర్కెలు తీరుతాయని నమ్మకం భక్తులలో ఉందని, ప్రజలందరు స్వామివారిని దర్శించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్న ప్రసాధాలు. స్వామి వారికి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. స్వామివారిని భక్తిశ్రద్దలతో ఏటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దర్శించుకోవాలని ఆయన కోరారు.

# తిరుపతి డివిజన్

## ఘనంగా చిల్డ్రన్స్ హైజిన్ పార్లమెంటు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, జనవరి 1 ప్రభాతవార్త :**



అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఒక్క రోజు పాటు చిల్డ్రన్స్ హైజిన్ పార్లమెంటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 60 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్‌ఫర్‌సన్ డాక్టర్ ప్రతాప్‌సి రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య రక్షక్ కార్యక్రమానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యలు ఉన్నాయన్నారు. స్వల్పకాలిక లక్ష్యలలో పరిశుభ్రత సంబంధిత కారణాల చేత వ్యాధుల ప్రభవం తగ్గించడం, దీర్ఘకాలిక లక్ష్యలలో పరిశుభ్రత నడుమ సంబంధం అర్థం చేసుకుని వ్యక్తిగతంగా ఇల్లు, కమ్యూనిటీ స్థాయిలో వాటిని ఆచరించగల్గిన సమాజాన్ని నిర్మించడం, ఈ సమాజం నీరు, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందుకు సంబంధించి అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ హెజిన్ పార్లమెంటు నిర్వహించామన్నారు. ఇందులో 60 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఆరు వందల మందివిద్యార్థులు, 60మందిఉపాధ్యాయులుపాల్గొన్నారని అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అపోలో ప్రతినిధిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొజ్జల బృందమ్మకు తెదేపా నాయకులు శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త**



2023 ఆంగ్లనూతన సంవత్సరాది సందర్భంగా మాజీ మంత్రివర్యులు దివంగతనేత బొజ్జలగోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జలబృందమ్మను ఊరందూరు గ్రామంలో పట్టణ తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో కలసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, తిరుపతి తెలుగుదేశంపార్టీ పార్లమెంటు కోశాధికారి కంటా.రమేష్, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాలు.ఉష, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి), రైతు సంఘ పార్లమెంటు నాయకుడు ప్రకాష్‌నాయుడు, షాకిరాలీ, ప్రసాద్‌నాయుడు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు పోలూరుశ్రీనివాసులురెడ్డి, మునీంద్ర, ఆర్ముగం, ఖాదర్‌బాషా, మునిరాజయాదవ్, కన్నావరంహరిబాబు, అస్మత్,దొరబాబు, బషీర్, ఎంఎస్‌రెడ్డి,యాదగిరి, వెంకటేశ్వర్లు, కిట్టు, సాయి, రామకృష్ణ, దిలీప్ మరియ తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ, పవిత్రారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

**తొట్టంబేడు, జనవరి 1 ప్రభాతవార్త**



ఆంగ్లనూతన సంవత్సరం సందర్భంగా స్థానిక వైకాపా కార్యాలయం అతిధులతో సందడి నెలకొంది. శాసనసభ్యుడు బియ్యపుమధుసూధన్‌రెడ్డికి మండల ఎంపిపి ఉన్నం నిర్మల, వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవానుదేవనాయుడు ఆధ్వర్యంలో ఎంపిడిఓ తరుణాక్షిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అన్నిశాఖల అధికారులు దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఎంఎల్ఏ తనయు బియ్యపు పవిత్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎంపిపి ఉన్నంనిర్మలవాసుదేవనాయుడులు ఆమెకు పుష్పగుచ్చం అందించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు సూపరింటెండెంట్ మధుసూధన్, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, చెంచయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, సీనియర్ జనార్ధన్, కంప్యూటర్ ఆపరేషర్ చిరంజీవి పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఇక అర్బన్ సిఐ అంజూయాదవ్, బుచ్చినాయుడుకండ్రిగ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్, రూరల్ సిఐ కృష్ణమోహన్, టుటౌన్ సిఐ భాస్కర్‌నాయక్,ఎస్‌ఐలు వెంకటేశ్వర్లు, రాఘవేంద్రలు ఎంఎల్ఏను కలసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలపడంతోపాటు, పవిత్రారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్జీవో నాయకుని పలువురు శుభాకాంక్షలు

**తొట్టంబేడు, జనవరి 1 ప్రభాతవార్త**



జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ఎపి ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షులు చల్లా.చెంచు రత్నం యాదవ్‌కు స్థానిక తొట్టంబేడు పంచాయతీ కార్యాలయంలో ఎన్జీవో సంఘ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు అందించడంతో పాటు పలువురు భారీపూలమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యాలయంలోకేక్‌కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోపలువురు పంచాయతీరాజ్ సిబ్బంది మరియు ఎపిఎన్జీవోనాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మిద్దెలహరి యువసేన ఆధ్వర్యంలో వేడుకలు



**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త**
మిద్దెలహరి యువసేన ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు తిరుపతి జిల్లా వైఎస్‌ఆర్‌సిపి బిసి విభాగ అధ్యక్షులు, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్,మాజీ ఆప్కోడైరెక్టర్ మిద్దెలహరిని మిద్దెలహరియువసేన కార్యాలయం వద్ద అభిమానులు, యువసేన కార్యకర్తలు భారీగజమాలతో సత్కరించి కేక్‌కట్ చేయించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు సిద్దులుగారిజయబాబు, కొట్టిడిమధుశేఖర్, అంజూరుశ్రీకుమార్, అడపాలప్రసాద్‌లు మిద్దెలహరిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎపిటిఎఫ్ టీచర్స్ యూనియన్, మున్సిపల్ ఉద్యోగులు, ఆర్టీసి యూనియన్ నాయకులు, బిసి సంఘాల నాయకులు చేనేత కార్మిక యూనియన్ నాయకులు, ముస్లింమైనార్టీ నాయకులు మహిళా నాయకులు, స్కిమ్స్ కళాశాల సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## భారతీయ సాంప్రదాయాల్లో గోమాతకు విశిష్ట స్థానం

**- డాక్టర్ చంద్రప్ప**



**శ్రీకాళహస్తిరూరల్, జనవరి 1 ప్రభాతవార్త**
సనాతన భారతతీయ సాంప్రదాయాల్లో గోమాతకు విశిష్టమైన స్థానం వుందని తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామంలో వెలసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలైన జూలుగంటి సత్యనారాయణ శెట్టి కుమారులు ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శనం, ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయంలో టిటిడి ధర్మకర్తల మండలి ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ పి. రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో గోమాతకు వున్న విశిష్టతను గురించి పూజల్లో పాల్గొన్న భక్తులకు వివరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గరికపాటి రమేష్, డిల్లీకుమార్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో పింఛన్‌ను పంపిణీ చేసిన వైస్‌చైర్మన్



పుత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి పెంచిన పెన్షన్ పథకాన్ని పట్టణంలో 14వ వార్డు మునిసిపల్ కౌన్సిలర్, వైస్ ఛైర్మన్ అయిన డి.జయప్రకాష్ నూతన సంవత్సరం మొదటి రోజైన ఆదివారం వినూత్న రీతిలో ప్రారంభించారు. తన వార్డు పరిధిలోని ప్రాంతాల్లో ఆయన ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా ఫోటోలు ముద్రించిన కవర్లలో పెంచిన పెన్షన్ మొత్తాన్ని వుంచి లబ్ధిదారులకు అందించారు. ఈ నెల నుంచి వైఎస్సాఆర్ పార్టీ ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని 2,750 రూపాయలకు పెంచిందని... వచ్చే ఏడాది నుంచి 3000 రూపాయలు చేస్తుందని చెబుతూ పంపిణీ చేశారు. మునిసిపాలిటీలోనూ మిగిలిన 26 వార్డుల్లోనూ వాలంటీర్లు పించను పంపిణీ చేయగా 14వ వార్డులో మాత్రం సరికొత్త విధానంలో వైస్‌ఛైర్మన్ ఇవ్వడం లబ్ధిదారులను ఆకర్షించింది.

# ఆంగ్ల సంవత్సరాది ఆరంభం... నాయకుల ఇళ్ళ వద్ద సంబరం



వైకాపా కార్యాలయంలో ఎంఎల్ఏకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



ఎస్సీవీనాయుడు నివాసంలో కేక్‌కట్‌చేసే కార్యక్రమం

శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలో ఆంగ్లసంవత్సరాది సందర్భంగా ఆదివారం సంబరాలు చోటు చేసుకున్నాయి. రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో అంతంత మాత్రంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు జరగగా ఆదివారం 2023 ఆంగ్లసంవత్సరాది వేడుకల సందర్భంగా నాయకుల ఇళ్ళ వద్ద సందడి చోటు చేసుకుంది. ఓ వైపు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కార్యాలయం వద్ద వేలాది మంది హాజరై శాసనసభ్యునికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మాజీ శాసన సభ్యుడు ఎస్‌సివి నాయుడు, ఊరందూరు గ్రామంలో తెలుగుదేశం నాయకుల ఇళ్ళ వద్ద, సంతమైదానంలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్ ఇంటి వద్ద సంబరాలు జరిగాయి. జనం పాశ్చాత్య మోజులో మునిగి తేలుతున్నారు. శనివారం అర్ధరాత్రి నుంచి యువకులు, విద్యార్థులు 'హ్యాపీ న్యూయిర్' అంటూ సంబరాల్లో మునిగి తేలారు. కాగా అధికార వైకాపా పార్టీ నాయకుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర సంబరాలు మిన్నుముట్టాయి. అయితే ఈ ఏడాది నూతన సంవత్సరాది వేడుకల సందర్భంగా రాత్రి పది గంటల తరువాత పోలీసులు ఆకతాయిల ఆట కట్టించటానికి సమర్థవంతంగా కృషి చేసారు. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని వివిధ శాఖలకు చెందిన అధికారులు,పార్టీ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున ఆయనను కలసి ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు వేదపండితులతో వెళ్ళి శివయ్య ప్రసాదాలతో ప్రత్యేకంగా వేదపండితులచే ఆశీర్వచనం అందించారు. కాగా మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఇంటి వద్ద అభిమానులు, అనుయాయుల కోలాహలం కనబడింది. రాజకీయ నాయకులకు వివిధ సంఘాల నాయకులు, అధికారులు, కార్యకర్తలు కలసి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంటివద్ద పలువురు నాయకులు సంఘాల నాయకులతో కోలాహలం చోటు చేసుకుంది.

# గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు



కాణిపాకం, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాది సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని ఆదివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈమేరకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జడ్జి జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న వరాలే, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కార్తీక్, విశాఖపట్నం ఎమ్మెల్యే వాసుపల్లె గణేష్, మాజీ ప్రధాని దేవేగౌడ కుమారుడు రేవన్నలు కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.


అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రమేష్, బాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు











తిరుపతిలో ఆదివారం రాత్రి తెప్పలపై విహరిస్తున్న కపిలేశ్వరస్వామి

## మరో ఏడాది పాటు ఉచిత రేషన్

కోట, జనవరి 1 ప్రభాతవార్త : నిరుపేదలందరికీ మరో ఏడాది పాటు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు కేంద్ర మంత్రి మండలి ఇటీవల ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకంలో భాగంగా నిర్ణయం తీసుకోవడంతో జిల్లాలోని తెల్లరేషన్‌కార్డులు కలిగి ఉన్న పేదలందరికీ ఈ నెల నుంచి డిసెంబర్ నెల వరకు ఉచితంగా బియ్యం అందజేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలలుగా ఇప్పటికే ఉచితంగా అందజేస్తున్నారు. అర్హులకు రాష్ట్రప్రభుత్వం కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేసింది. 2020లో కరోనా వ్యాపించిన సమయంలో ఏప్రిల్ నుంచి జూలై వరకు మొదటి విడతలో డబుల్ కోటాలో రేషన్ బియ్యం పంపిణీ చేశారు. తర్వాత ఆగస్టు నుంచి డిసెంబరు వరకు 10 కిలోలు బియ్యం అందజేశారు. అనంతరం కేంద్రప్రభుత్వం బియ్యం పంపిణీని విడతల వారీగా పొడిగిస్తూ వస్తోంది. ప్రస్తుతం డిసెంబర్ గడువు ముగియడంతో మరో ఏడాది పాటు ఉచితంగా బియ్యం అందజేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

## మొగిలీశ్వరాలయంలో నూతన సంవత్సర వేడుకలు

బంగారుపాళ్యం, జనవరి 1 ప్రభాతవార్త: స్వయంభూ శ్రీ మొగలీశ్వరాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జామునే మూల విరాట్ స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఓ మునిరాజులు తగు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉచిత ప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే బంగారుపాళ్యంలోని గ్రామ దేవత ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు మురళీ గురుకుల్ అమ్మవారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే ఓం శక్తి ఆలయంలో ఓం శక్తి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. నలగాంపల్లి దేవరకొండపై వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు. అలాగే వజ్రాలపుర బోయకొండ ఆలయ ఆవరణలోని అమ్మవారు, పరమశివుడు, సుబ్రమణ్యంస్వామి, వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎస్పీ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర సంబరాలు



చిత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త : ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కొత్త సంవత్సర సంబరాలు నిర్వహించారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డిని అడ్మిన్ ఎఎస్పీ జగదీష్, నగర డిఎస్పీలు శ్రీనివాసమూర్తి, తిప్పేస్వామి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలి పారు. కొత్త సంవత్సరంలో మరింత ఉత్సా హంగా ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరిం చడానికి దృష్టి కేంద్రీకరిం చాలని ఎస్పీ కోరారు.

## యువగళంపై టిడిపి ర్యాలీ

బంగారుపాళ్యం, జనవరి 1 ప్రభాతవార్త : జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రపై ఆదివారం తెలుగుదేశం నాయకులు బంగారుపాళ్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి చేపట్టి రహదారిపై వరకు కొనసాగించారు, అంతకుముందు మండల టిడిపి అధ్యక్షుడు జయప్రకాష్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ కుప్పం నుండి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ పాదయాత్ర ఫిబ్రవరి 4, 5 తేదీల్లో బంగారుపాళ్యం చేరుకొంటుందని, ఈ పాదయాత్ర విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ యువగళం నినాదంతో లోకేష్ పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జనార్ధన్‌గౌడు, ఉపాధ్యక్షుడు కమలనాథరెడ్డి, లోకనాథంనాయుడు, జిల్లా కార్యదర్శి కోకా ప్రకాష్‌నాయుడు, పార్లమెంటు కార్యదర్శి కోదండయాదవ్, నాయకులు మంజునాథ్, రాజేంద్రనాయుడు, దేవయాని, కుమారి, జాకీర్, నాసిర్‌ఖాన్, రమేష్, గిరిబాబు, చంద్రశేఖర్‌నాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: 02బిపాళ్యం: రహదారిపై టిడిపి నాయకులచే యువగళం ర్యాలీ

## ఘనంగా ఆలయాల్లో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు



వెదురుకుప్పం, జనవరి 1 ప్రభాతవార్త : మండలంలోని పలు ఆలయాల్లో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆలయాలను శుభ్రచేయించి చలువ పందిరిలు, విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తుల సౌకర్యం వసతులు ఏర్పాటు చేశారు. మండలంలోని చవటగుంట ఆవుదేవర నందీశ్వర ఆలయం, డిఆర్‌ఎన్ కండిగ సమీపంలో అరుణగిరి కొండ పై వేలసిన శివాలయంలలో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దీంతో భక్తులు దైవదర్శనం చేసుకుని కొత్త సంవత్సరంలో శుభాలు జరగాలని దైవర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్కేఆర్



చౌడేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త : మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు బోయకొండ పురాతనదేవాలయాల పునర్నిమాన దాత, బోయ కొండ మాజీ ఛేర్మన్ ఎస్కే వెంకట్రమణారెడ్డి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు కుమారుడు రాజశేఖర్‌రెడ్డిలు బాబును కలసి పుష్పగుచ్ఛాన్నందించారు.

## మేయర్ శిరీషకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



తిరుపతి కార్పొరేషన్, జనవరి 1 ప్రభాతవార్త : 2023 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా నగర పాలక మేయర్ డా. శిరీషకు శుభాకాంక్షలు వెల్లువ తెలియజేసిన నగర ప్రముఖులు తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు ఉప మేయర్, కార్పొరేటర్లు, నగర పాలక అధికారులు, తహశీల్దార్, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, నగర ప్రముఖులు, వైఎస్‌ఆర్‌సి నాయకులు తదితరులు ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## కోటలో నూతన సంవత్సర వేడుకలు



కోట, జనవరి 1 ప్రభాతవార్త : కోట మండలంలో శనివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలతో సందడి నెలకొంది. మండలంలోని పలు విద్యాసంస్థల్లో నూతన సంవత్సరానికి విద్యార్థులు కేరింతలు కొడుతూ కేకులు కట్ చేసి నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. పలు సంస్థల్లో ఉద్యోగులు పైస్థాయి అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి వైసీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి రామ్‌కుమార్‌రెడ్డిని కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు సత్కారం




తిరుపతినగరం, జనవరి 1 ప్రభాతవార్త:నూతన సంవత్సరం సందర్భంగా రేణిగుంట బిస్మిల్లా నగర్ వద్ద ఉన్న అభయక్షేత్రం మానసిక వికలాంగులకు రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం కేక్‌ను కట్ చేయడంతోపాటు చిన్నారులకు చాక్లెట్లను అందరికి పంచిపెట్టారు. డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంను అభయక్షేత్రం డైరెక్టర్ తస్లీమా మరియు హిమబిందులు దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రతిభావంతులుకు తాను ఎన్నడూ అండగా ఉంటానని ఏ అవసరమొచ్చినా తనను సంప్రదించాలని కోరారు. కొత్త సంవత్సరం వేడుకలను అభయక్షేత్రంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మహబూబ్ బాషా, సిటి సుబ్రమణ్యం, కన్నన్ తిరుమలరెడ్డి, హిమబిందురవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్‌పై హత్యాయత్నం



శ్రీకాళహస్తి రూరల్, జనవరి 1 ప్రభాతవార్త :శ్రీకాళహస్తి మండలం ఇనగలూరు గ్రామ వాలంటీర్ అంతటి రామ రాఘవేంద్రపై గ్రామానికి చెందిన కొందరు ఉద్దేశపూర్వకంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్ప డ్డారని ఫిర్యాదు అందింది,కొత్త సంవత్సర వేడుకల్లో కొందరు తప్ప తాగి వాలంటీర్ ఇంటి వద్ద ఉద్దేశ పూర్వకంగా బాణ సంచా కాల్చటంతో వివాదం చోటు చేసుకుంది. తన ఇంటి ఎదురుగా బాణసంచా ఎందుకు కాల్చుతున్నారని పసి బిడ్డలుభయపడుతున్నారని చెప్పినందుకు చెలికం మోహన్‌రెడ్డి, జడపల్లి రాఘవ, నడవాలి చిరంజీవిలు శృతి మించి వాలంటీర్‌పై దాడికి పాల్పడ్డారని చేతులు,కాళ్ళతో తన్ని గాయపరచారని వాలంటీర్ తప్పించుకొనుటకు ప్రయత్నించగా మరో సారి కత్తి, రాళ్ళతో దాడి చేసి గాయాలయ్యాయని ఆయన్ను ఏరియా ఆసుపత్రి కి తరలించినట్లు సమాచారం

## శివయ్య సేవలో సినీ డైరెక్టర్



శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త:దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా సినీడైరెక్టర్ దర్శించుకున్నారు. గీతాగోవిందం, సర్కారువారి పాట సినిమా డైరెక్టర్ పరశురాం కుటుంబసభ్యులతో పాల్గొన్నారు.వారికి లక్ష్మీపతి, శశి,శ్రీవారి సురేష్, పార్థ తెలిపారు.ఈ సందర్భంగా పరశురాం మాట్లాడుతూ అక్కినేని నాగచైతన్యతో త్వరలో ప్రారంభిం చనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం ఎంతో ఆనందం కల్గించిందన్నారు.


## ప్రజల విశ్వాసాన్ని పొంది మరింత సేవలందించాలి : జిల్లా ఎస్పి



తిరుపతి క్రైం, జనవరి 1 ప్రభాతవార్త :నూతన సంవత్సరం అందరికీ నూతన ఉత్తేజాన్ని ఇవ్వాలని, క్రమశిక్షణతో ప్రజల విశ్వాసాన్ని పొంది మరింత మెరుగైన సేవలందించాలని ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో ఎస్పి పరమేశ్వర రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరు నూతన ఉత్తేజంతో క్రమశిక్షణతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించి కొత్త ఏడాదిలో ఉత్సాహంతో పని చేస్తారని ఆశిస్తున్నానని జిల్లాలో పని చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి ఆ దేవదేవుడు ఆయు ఆరోగ్యాన్ని సుఖ శాంతులను ఇవ్వాలని కోరుకుంటున్నానని జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పిలు కులశేఖర్, క్రైం అడ్మిన్ విమల కుమారి, ఎస్‌బి డిఎస్పి సురేందర్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్లకు మంగళం

## 170 పెన్షన్ దారులకు నిలుపుదల చేస్తూ నోటీసులు లబోదిబోమంటున్న లబ్ధిదారులు



ఓజిలి, జనవరి 1, ప్రభాతవార్త : జీవిత చరమాంకంలో ఉన్న పండుటాకులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కంటి మీద కునుకు పట్టనీయడం లేదు. ఇంతకాలం ప్రభుత్వమిచ్చే పింఛన్ డబ్బులను ఆరోగ్యానికి సంబంధించిన మందులు, ఇతరత్రా వాటి కోసం వినియోగించు కునేవారు. ఇదే సమయంలో ఆర్థిక సాయాన్ని జవనరి నుంచి పెంచుతు న్నట్లు ఇటీవల వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఆ సంతో షం మరువకముందే పిడుగులాంటి సమాచారాన్ని మెల్లగా చేరవేసింది. ఇంత కాలం పింఛన్లు తీసుకున్న వారిలో కొందరు అనర్హులంటూ నోటీసులు అందజేసింది. అర్హతను 15 రోజుల్లో రుజువు చేసుకోవాలని చెప్పడంతో పింఛన్ టెన్షన్ మొదలైంది. తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గ్రామాల వారీగా ఇప్పటికే అధికారులు జాబితాను సిద్ధం చేశారు. రద్దు చేసే పింఛన్ల జాబితాలను సచివాల యాలకు పంపారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా లబ్ధిఆరులకు నోటీసులు ఇస్తున్నారు. నోటీసులు చూసిన లబ్ధిదారులు బోరుమంటు న్నారు. జనవరిలో రూ. 250 అదనంగా పెంచుతామని ఆశపడ్డామని, ఇప్పుడు ఉన్న పింఛన్ ఎత్తేస్తే ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెల నుంచి పింఛన్‌ను రూ. 250 పెంచి మొత్తం రూ. 2750 ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం మరో వైపు నిబంధనల పేరుతో కొన్ని పింఛన్లను తీసేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఓజిలి మండలంలో 170 మందిని నిబంధనల మేరకు అనర్హులుగా ప్రకటించి, వీరికి పింఛన్ నిలుపుదల చేస్తూ నోటీసులు పంపారు. ఇలా ప్రతి సచివాలయం నుంచి 10 నుంచి 15 వరకు పింఛన్లు రద్దయ్యాయి. ఓజిలి మండలంలో 170 మంది పింఛన్లు నిలుపుదల చేస్తూ నోటీసులు ఇచ్చారు. గత ప్రభుత్వ హయాం కన్నా ముందు నుంచి పింఛన్లు పొందుతున్న వారికి కూడా పింఛన్లు నిలుపుదల చేస్తూ ఈ నెల 21 నుంచి సచివాలయాల వారీగా నోటీసులు ఇచ్చారు. సదురు నోటీసుల్లో వారి కుటుంబాల వివరాలను పరిశీలిం చిన పింఛన్ దారుల కుటుంబంలో ఎవరికయినా ఫోర్ వీలర్ ఉన్నా, వారు ఉంటున్న ఇల్లు వెయ్యి చదరపు అడుగుల పైన ఉన్నా సరాసరి విద్యుత్ బిల్లు 300 యూనిట్లు దాటినా, 3 ఎకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్ట వరకు ఉన్నా వారి పింఛన్‌ను నిలుపుదల చేశారు. ఎకరాల భూమి ఉన్న వారు నాలుగు చక్రాల వాహనం ఉన్న వారు మిగిలిన కారణాలతో మరికొంత మంది అనర్హుల జాబితాలోకి వెళ్లారు. వీరిలో ఎక్కువమంది తమకు పింఛన్ పొందేందుకు అర్హత ఉందంటూ తగిన వివరాలతో సచివాల యాల చుట్టూ తిరుగుతున్నారు. వారి నుంచి దరఖాస్తులు తీసుకున్న సచివాలయ సిబ్బంది ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నారు. ఇదంతా పూర్తి కావడానికి చాలా కాలం పడుతుంది. దీంతో నూతన సంవత్సరంలో 170 మంది తమ ఫించన్ను కోల్పోతున్నారు. ప్రభుత్వం స్పందించి అర్హులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన పెన్షన్ దారులు వాపోతున్నారు.